గౌరవనీయులైన న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర నారాయణ

-

ఎఫ్.సి.ఎ.నెంబరు.222/2015 మరియు ఎఫ్.సి.ఎ.ఏం.పి.నెంబరు.454/2015

-

తీర్పు:

( గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్. సుభాష్ రెడ్డి గారిచే వెలువరించబడెను)

1955, హిందూ వివాహ చట్టం 25 మరియు 27తో చదువబడు సెక్షన్లు 12(1) (ఎ) క్రింద అప్పీలుదారుడు దాఖలు చేసిన ఓ.పి.నెం.1203/2011 తేది.25-11-2014న, కుటుంబ న్యాయస్థానం, హైదరాబాద్, కొట్టివేయబడిన ఉత్తర్వు వలన, వ్యధితుడై, కుటుంబ న్యాయస్థానముల చట్టం 1984, సెక్షన్ 19 క్రింద ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

అప్పీలు పెండింగులో ఉండగా, ఓ.పి.నెంబరు.1203/2011 దాఖలు చేసియున్న చట్ట నిబంధనను, సెక్షన్ 13 (బి)తో ప్రత్యామ్నాయా సవరణ కోరుతూ అప్పీలు దారుడు ఎఫ్.సి.ఎ.ఎమ్.పి.నెం.465/2015 దాఖలు చేసెను. ప్రార్థించినట్లుగా సవరణను అనుమతించుచూ ఒక ప్రత్యేక ఉత్తర్వు ఇవ్వబడినది.

తదుపరి, కక్షిదారుల మధ్య కుదిరిన ఉమ్మడి రాజీ పత్రములోని షరతులకు లోబడి అప్పీలు పరిష్కరించుటకు అప్పీలుదారుడు ఎఫ్.సి.ఎ.ఎమ్. పి.నెంబరు.454/2015 కూడా దాఖలు చేసెను. అది పిటిషన్ కు జత చేయబడినది.

అప్పీలు పెండింగులో ఉండగా కక్షిదారులు వివాదం పరిష్కరించికున్నట్లు, మరియు వారి మధ్య కుదిరిన ఉమ్మడి రాజీ పత్రమునకు బంధించి చట్టంలోని సెక్షన్ 13 బి క్రింద వివాహం రద్దు కొరకు నిర్ణయించుకున్నట్లు కక్షిదారుల న్యాయవాదుల పేర్కొనినారు.

వ్యాజ్యము పిలువబడినప్పుడు, అప్పీలుదారుని ప్రాతినిధ్యము వహించిన, ప్రత్యేక పవర్ ఆఫ్ అటార్నీ కల్గియున్న వారు, మరియు ప్రతివాది వ్యక్తి గతంగా హాజరవ్వగా, వారిని గుర్తించిన, సంబంధిత న్యాయవాదులు, ఎఫ్.సి.ఎ.ఎమ్.పి.నెంబరు.454/2015కి జోడించబడిన ఉమ్మడి రాజీ పత్రములోని షరతులపై, అప్పీలును పరిష్కరించవలెనని అభ్యర్థించెను.

ఎఫ్.సి.ఎ.ఎమ్.పి.నెంబరు.454/2015 బలపర్చుటకు వేసిన ప్రమాణ పత్రములోని అంశములను పరిగణించుచూ ప్రార్థించినట్లుగా పిటిషనరు అనుకూలంగా ఉత్తర్వు ఇవ్వబడినది.ఉమ్మడి రాజీ పత్రములోని షరతులు మరియు నియమములకు లోబడి, అప్పీలు దారుని ప్రతివాదితో వివాహమును రద్దు చేయుచూ, అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది. ఉమ్మడి రాజీ పత్రములోని షరతులు డిక్రీలో భాగమై ఉండవలెను.

ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించబడినవి.ఖర్చులు లేవు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి ఎ.శంకర్ నారాయణ,

9 సెప్టెంబర్,2015